# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ ఆదివారం, 24 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 25 పేజీలు 08 వెల : 6/-


## తెలంగాణలోనూ సర్ జరగాలి

- 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చేందుకు కేంద్రం సిద్ధం
- తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తాం
- సింగరేణి కార్మికులు కట్టే ఐటీని తిరిగి జమ చేస్తాం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలోనూ సర్ జరగాలనీ, ఓటర్ల ప్రక్షాళన జరిగితే ఒక్క హైదరాబాద్‌లోనే మూడు, నాలుగు లక్షల బోగస్ ఓట్లు పోతాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు ట్యాంపరింగ్ అంశం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమికి అనుకూల పరిస్థితులున్నాయనీ, కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య సీట్ల పంచాయతీ నడుస్తున్నదని మంత్రి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధుల తో ఇష్టాగోష్టి నిర్వహించారు. మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయంలో వైసీపీ మద్దతు అడగకున్నా వాళ్లే ముందుకొచ్చి మద్దతు ప్రకటించారనీ, తెలంగాణలో ఫలానా ఇస్తేనే, పనిచేస్తేనే మద్దతిస్తామని బీఆర్ఎస్ నేతలు అనటం సరిగాదని



అన్నారు. ఇప్పటి వరకూ మద్దతుపై ఆ రెండు పార్టీలనూ సంప్రదించలేదని స్పష్టం చేశారు.



## మూసీ ప్రక్షాళనకు రూ.375కోట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు గాను 2024, 25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌లో కేటాయించిన విధంగా సుమారుగా రూ.375 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ నది ప్రక్షాళనలో భాగంగా నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తాజాగా ఆర్థికశాఖ విడుదల చేసిన నిధులతో మూసీ ప్రక్షాళన మరింత వేగంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. మూసీ సుందరీకరణను రూ.4100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టులో భాగంగా నదికి ఇరువైపులా రోడ్లు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. దీంతోపాటు మూసీనదిలో వరదనీరుతో పాటు డ్రైనేజీ నీటిని వేరు చేసేందుకు ఇంటర్ సెప్టర్ చానల్ నెట్‌వర్క్‌కు రూపకల్పన చేస్తున్నారు.

## పార్టీపరంగా బీసీలకు 42 శాతం టిక్కెట్లు!

- 28లోపు రిపోర్ట్
- బీసీ రిజర్వేషన్లపై న్యాయ నిపుణుల కమిటీ
- 29న మంత్రివర్గ సమావేశం
- హాజరైన సీఎం, మంత్రులు, మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు
- 'ఓట్ చోరీ' ప్రచార లోగో ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకునేందుకు టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) శనివారం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సెర్ఫ్ కమిటీ ఏర్పాటు చేస్తూ, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ ఈనెల 28లోపు నివేదిక సమర్పించనుంది. బీసీలకు పార్టీపరంగా 42 శాతం టిక్కెట్లు కేటాయించాలని పీఏసీ నిర్ణయిం చింది. స్థానిక ఎన్నికలు నిర్వహించాలా వద్దా అన్న అంశాన్ని కూడా ఇదే కమిటీ తేల్చనుంది. ఆ నివేదికపై 29న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన పీఏసీ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ బీ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీచేయడంతో, ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై న్యాయ నిపుణుల సలహాలు తీసుకోవాలని నిర్ణయించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడాన్ని పీఏసీ అభినందించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అభ్యర్థి ఎవరు అయినా విజయమే లక్ష్యమని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నాయకుల మధ్య ఐక్యత సాధించాల్సిన అవసరాన్ని సూచించారు. సమావేశంలో సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా ముందుకు వెళ్తోందని, కానీ బీజేపీ-బీఆర్ఎస్‌లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అభిప్రాయ పడ్డారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ జారీచేసిన నోటీసులపై భవిష్యత్ వ్యూహం కూడా చర్చించారు.

### ఓట్ చోరీ ప్రచార లోగో ఆవిష్కరణ

సమావేశంలో 'ఓట్ చోరీ' ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈనెల 26న రేవంత్‌రెడ్డి బీహార్ పర్యటనలో భాగంగా ఈ ప్రచారం ప్రారంభం కానుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిం చడం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ

మిగతా 8లో..

## నేడు సురవరం అంత్యక్రియలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాల ను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన తెలిసిందే. ఆదివారం మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికార లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, వివిధ పార్టీల నేతలు హాజరుకానున్నారు.



## యూరియాపై ఆందోళన వద్దు..

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ప్రస్తుతం 42 వే ల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, నే డు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల చివరి వరకు మరో 37,877 మెట్రిక్ టన్నుల యూ రియా వచ్చే అవకాశం ఉందని మంత్రి అన్నారు. యూ రియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సి ఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సీఎల్ నుండి రావాల్సిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఆర్ఎఫ్‌సీఎల్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యం కావడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

మిగతా 8లో..



## వందేళ్ల ప్రణాళికతో హైడ్రా




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా వందేళ్ళ భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని.. భవిష్యత్తు తరాలకు నీటివనరులను, ప్ర భుత్వ ఆస్తులను అందించే దిశగా ప్రణాళికలను రూపొందించుకుని ముందుకుసాగుతుందని హైడ్రా కమిషనర్ ఏవి రం గనాథ్ చెప్పారు. హైడ్రా చర్యలు తాత్కాలిక ఫలితాలనిచ్చేవి కాదనీ, శాశ్వత పరిష్కారం చేస్తున్నదనీ, మనకు మన పూర్వీకులు ఇచ్చిన సహజ సంపదను.. మనం భవిష్యత్తు తరాలకు అందించేట్టుగా చర్య లు తీసుకోవడం జరుగుతుందని రంగనా థ్ పేర్కొన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల యూనియన్ శనివారం నిర్వహించిన "మహానగర అభివృద్ధి ఆటంకాలు" అంశంపై 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల్లోకి ఈపాటికే వచ్చిన ని ర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదనీ, ఇప్పుడు చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లలోకి కొత్తగా వస్తున్న నిర్మాణాలపై చర్య లు తప్పకుండా తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం చెరువు ఖాళీ ప్రాంతాల కు కంచెలు వేస్తూ చెరువులకు రక్షణ క ల్పిస్తూ.. ఇకముందు ఆక్రమణలు, అక్ర మ నిర్మాణాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు.

పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నాం : ప్రయోగాత్మకంగా ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నామని, దశల వారిగా మిగతా చెరువులను అభివృద్ధి పరుస్తామని, సిఎస్ఆర్ పద్ధతిలో చాలా సంస్థలు ముందుకు వస్తున్నాయని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇప్పటి వరకు

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
24-08-2025


## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### గ్రామంలో విపరీతంగా దోమలు

### నివారణ చర్యలు చేపట్టాలంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మండల పరిధిలోని పెద్ద బీరువల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి తలుపుల రాముకి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు,పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. చాలా రోజుల నుంచి డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థలు ఉండడంతో దోమలు బెడద ఎక్కువగా ఉ ందనీ,తద్వారా గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించాలాన్నారు,నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీటిని తొలగిస్తూ, ఆయిల్ బాల్స్,స్ప్రేయింగ్,ఫాగింగ్ నిర్వహించాలని కోరారు. వినతి పత్రం అంద జేసిన వారిలో సిపిఎం పార్టీ శాఖ అధ్యక్షులు పెద్దపోలు రామారావు,దొంతిబోయిన వెంకన్న నరసయ్య,యనమద్ది సురేష్,పెద్దప్రోలు వీరభద్రం,పవన్,పుల్లారావు తదితరులు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో

# గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**మధిర సిఐ డి మధు**

టైమ్స్ ఆఫ్ వార్త - మధిర

ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు, పత్రిక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాలను ఆన్లైన్లో నమోదు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు ఊరేగింపు, అనుమతి కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది కేవలం మండవం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే అని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉ ంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తర్వాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని https://policeportal.tspo-lice.gov.in లింకును క్లిక్ చేసి, అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు. కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటున్నారు, అదేవిధంగా మండపం నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే అని స్పష్టం చేశారు. మండపాలకు వినియోగించే విద్యుత్తును సంబంధిత శాఖ అనుమతితో తీసుకోవాలని, దీంతో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుందని తెలిపారు. వినాయక విగ్రహాలు తీసుకు వచ్చేటప్పుడు అదేవిధంగా నిమజ్జనానికి తీసుకు వెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. మండపం ఏర్పాటుచేస్తే స్థలం కోసం సంబంధించి శాఖలచే అనుమతి తీసుకోవాలని, స్థలం యజమాని అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లు వినియోగించకూడదని సూచించారు. మండపాల్లో, శోభయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితులను డీజే ఏర్పాటు చేయరాదని తెలిపారు. గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటరీ లు ఉండే విధంగా నిర్వాహకులు తగు



చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనలను దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూ లైన్ లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలన్నారు. గణేశ మండపాల వద్ద ఎప్పుడైనా అగ్నిప్రమాద సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దగ్గర్లో రెండు బకెట్ల నీళ్ల , రెండు బస్తాల ఇసుక, యాంటీ ఫైర్ ఎక్సింగ్విషర్ (ఆంటీ ఫర్ ఎక్విప్మెంట్)ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్య మతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పూర్తిగా నిషేధమని తెలిపారు. అదేవిధంగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ అధికారుల తనిఖీకి వచ్చిన ప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించిన తక్షణమే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులు నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహం ఉన్న డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసులకు సహకరిస్తూ, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, వినాయక నవరాత్రులు, శోభాయాత్ర పూర్తి చేయాలని తెలిపారు.

## ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ సూచిక బోర్డు నాడు పాత, నేడు కొత్త ఏర్పాటు..





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్‌లోని శ్రీ సిద్ధరామేశ్వర స్వామి సన్నిధిలో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ సూచిక బోర్డును నేడు నూతనంగా ఏర్పాటు చేశారు. శ్రీ కౌసల్య దేవి ఫౌండేషన్, యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పెద్ద బచ్చి గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి సహకారంతో భక్తుల కోరిక మేరకు బోర్డును కొత్త రంగులతో మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్ సుడిగాలి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూర్ మండలంలో గల ఆరోగ్య ఉప కేంద్రం బస్వాపూర్‌ను ఆకస్మిక తనఖీ చేయడం జరిగింది. ఇట్టి ఆకస్మికతనికిలో భాగంగా జిల్లా కలెక్టర్ బస్వాపూర్ లోని ఆరోగ్య ఉప కేంద్రం లో అందుతున్నటువంటి సేవలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. బస్వాపూర్‌లోని ఆరోగ్య ఉప కేంద్రంలో అందుతున్నటువంటి సేవలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచనలు అందించారు అట్లాగే ప్రజలు వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మలేరియా,డెంగ్యూ ,వ్యాధులు నిర్ధారించు పరీక్షలకు సంబంధించిన కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను, జెడ్‌పిఎస్, పాఠశాలను తనిఖీ చేశారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో డాక్టర్ విద్యా ప్రోగ్రాం ఆఫీసర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి మరియు బిక్కనూర్ వైద్యాధికారి డా.యేమీమా, డాక్టర్, దివ్యఇతర వైద్య సిబ్బంది, మండలం ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎంఈఓ, రాజ గంగారెడ్డి, హౌసింగ్ ఏఈ, లహరి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట్ రమణ,వివిధ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## నిందితుడు అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఖమ్మం శ్రీరామ్‌నగర్ రోడ్ నం.1లో తూము అంజయ్యపై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు తన్నీర్ శ్రీనును పోలీసులు అరెస్ట్ చేశారు. స్థల వివాదం కారణంగా ఆగస్టు 21న ఉదయం జరిగిన ఈ ఘటనలో అంజయ్యకు గాయాలు అయ్యాయి. నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.

## ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన సెక్టోరియల్ ఆఫీసర్ రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల వనరుల కేంద్రం నందు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని జిల్లా ప్లానింగ్ కో- ఆర్డినేటర్ (సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్) రామకృష్ణ శనివారం సందర్శించారు. మండలంలో ఆధార్ లేని విద్యార్థులందరికీ వెంటనే ఆధార్ నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని తల్లి దండ్రులు వారి పిల్లల కొరకు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,మండల విద్యాధికారి దామాల పుల్లయ్య, యం ఆర్ సి సిబ్బంది, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుల నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఆత్మ డైరెక్టర్ కొప్పులు గోవిందరావు తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల బుచ్చయ్య ఉదయం మృతి చెందినారు. వారి పార్థిదేహానికి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, సొసైటీ డైరెక్టర్ గోవిందరావు, సిపిఐ మండల నాయకులు సింగారపు సత్యనారాయణ ,షేక్ దస్తగిరి తదితరులు ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి మండల స్థాయి సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడానికి శనివారం ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పార్టీ అనుసరించాల్సిన ఇది విధానాలపై సంస్థాగతంగా పార్టీ బలోపేతం గురించి నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పక్కా గృహాలు అనర్హులను అర్హులుగా ప్రకటిస్తున్నారని నిజమైనటువంటి లబ్ధిదారులు అనేకమంది ఇండ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని ప్రజాస్వామ్యంలో ప్రజాధనంతో నిర్వర్తించే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించాలి కానీ ఆర్థికంగా ఉన్నత వర్గాలకు కాదని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందని రైతుబంధు 15000 ఇస్తామని 12000 కుదించి మాట తప్పడం 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయకపోవడం కవులు రైతులకు ఆర్థిక సహాయం ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 వివాహానికి తులం బంగారం ప్రతి ఇంటిలో స్త్రీకి నెలకు 2500 హామీలన్నీ నెరవేర్చడం లేదని గద్దెనెక్కేవరకు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు, పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు గడుస్తున్న పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన 15 ఫైనాన్స్ నిధులు ఆగిపోయాయని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సీజనల్ వ్యాధులతో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను వివరిస్తూ బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందించారు, ఈ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ బోనకల్ మండల బిజెపి అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక, దళిత మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, యువమోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరుశురాం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాం, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు దొంతిబోయిన సురేష్, మండల నాయకులు మరీ రామారావు, ప్రవీణ్ ,బెజవాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# నిజమైన లబ్ధిదారుల దాకా చేరని ఇందిరమ్మ ఇండ్లు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

పేదల కలల ఇల్లు కావాల్సిన ఇందిరమ్మ ఇల్లు పథకం అసలు ఉద్దేశం తప్పిపోతోందని ప్రజల్లో నిరాశ వ్యక్తమవుతోంది. ఇల్లు లేని నిరుపేదలు ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్నా, వారికి ఇళ్లు మంజూరు కాకుండా, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి ఈ పథకం లబ్ధి చేరుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో వాస్తవ పరిస్థితి చూస్తే, అనేక మంది నిజమైన లబ్ధిదారులు ఏళ్ల తరబడి ఎదురు చూస్తూనే ఉన్నారు. పరిశీలన పేరుతో అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ మధ్యవర్తుల ప్రాబల్యం, స్థానిక నాయకుల ఒత్తిడుల వల్ల అసలు అర్హులు వెనకబడిపోతున్నారు. ఫలితంగా పేదల కంట కలల ఇల్లు ఇంకా దూరంగా మారిపోతోంది. ప్రభుత్వం ఇల్లు లేని వారిని గుర్తించి వారికి గృహాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించినా, అమలులో అవకతవకలు బహిర్గతమవుతున్నాయి. ఒకరికి ఇప్పటికే ఇల్లు ఉండి కూడా మరొకటి మంజూరవుతుండగా, నిజంగా ఇల్లు లేని పేదలు అయితే ఇందిరమ్మ ఇల్లు పేరు వినడమే తప్ప దాని లబ్ధి పొందలేకపోతున్నారు. మాకు నిజంగా ఇల్లు లేదు, కానీ మాకు కాకుండా ఉన్నవాళ్లకే మంజూరు చేస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయం అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కోరుకుంటున్నది ఒక్కటే అర్హుల జాబితాను పారదర్శకంగా తయారు చేసి, రాజకీయ జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులకే ఇళ్లు ఇవ్వాలని. స్థానిక ఎమ్మెల్యే ఈ అంశంపై తక్షణమే దృష్టి పెట్టాలని అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్టు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.





TIMES OF VARTHA (14-08-2025)1234_times of varha main (13-2).qxd 8/24/2025 8:20 AM Page 3





# నీటి సమస్యతో అల్లాడుతున్న జాజిరెడ్డిగూడెం

- ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన ఎస్సీ మాదిగ, మాల, కాలనీ వాసులు
- నీటి సమస్యను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తాం
- పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్‌కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



జాజిరెడ్డిగూడెం మండలంలోని ఎస్సీ మాల, ఎస్సీ మాదిగ, సినిమా టాకీస్ కాలనీల్లో ఏడాది నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా, శాశ్వత పరిష్కారం చూపాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్‌కుమార్ అన్నారు. గ్రామంలో కొత్తగా రెండు వాటర్ ట్యాంకులు నిర్మించి, మిషన్ భగీరథ ద్వారా అన్ని బజార్లకు నీటిని అందించాలని కోరారు. ఎస్సీ మాల కాలనీ వాసుల సమస్య నీటి సమస్యను తక్షణమే కలెక్టర్, ఎంపీడీఓ పరిష్కరించకుంటే అధికారుల కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో భారీ నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో పగిడిమర్రి శ్రీరాములు, గండమల్ల ఎల్లయ్య, ప్రవీణ్, కట్ల సైదులు, నిమ్మల వెంకన్న, లక్ష్మి, హేమలత, సైదమ్మ, లక్ష్మి ప్రమోద్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి నిన్న రాత్రి అనారోగ్యంతో హైదరాబాదులోని హాస్పటల్లో మరణించారు. శనివారం బాన్సువాడ పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీఆధ్వర్యంలో సురవరం సుధాకర్రెడ్డి చిత్రపటానికి శనివారం నాడు పూల మాలలు వేసి నాయకులు కార్యకర్తలు నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి మరణించడం సిపిఐ పార్టీకి తీవ్రమైన లోటు అని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు, ఆయన పని చేశారని ఆయన తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాము అని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి డివిజన్. కార్యదర్శి డి. శంకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ గొప్ప మహా నాయకుని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణించడం యావత్ కార్మిక, కర్షక, వర్గానికి తీరని లోటు అని, ఆయన ఆశయ సాధన కొరకు మనమందరం పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, గంపల సాయిలు, పుట్టి సాయిలు, రాపర్తి సాయిలు, అంజయ్య, ఒల్లెపు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర-2కు శంకుస్థాపనలు

**శంకుస్థాపన చేసిన ఎంపీడీవో ఆర్.రమాదేవి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర-2 కార్యక్రమం క్రింద మండలంలోని 22 గ్రామపంచాయతీలలో శుక్రవారం అధికారులు పనుల ప్రారంభోత్సవాలు, కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రావినూతల గ్రామపంచాయతీలో ఎంపీడీవో రూరావత్ రమాదేవి ఆధ్వర్యంలో (2) క్యాటిల్ షెడ్లను ప్రారంభోత్సవం చేసి వాటి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం హార్టికల్చర్ (డ్రాగన్ ఫ్రూట్) వర్కు చెక్కు పంపిణీ, కొత్త క్యాటిల్ షెడ్లు శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా వికలాంగులకు, వయోజనులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానము చేసి గ్రామసభనిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎం. పీ. ఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఏపీవో బసవోజు కృష్ణకుమారి, రావినూతల పంచాయతీ కార్యదర్శి వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్ లావూరి శ్రీనివాసరావు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పల్లెనిద్ర

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



బిజెపి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం చింతకాని మండలంలో జరిగినది. రాష్ట్ర పార్టీ సూచన మేరకు జిల్లా పార్టీ ఆదేశానుసారం మండలంలో విస్తృత పర్యటన లో భాగంగా రేపల్లెవాడ గ్రామ రైతులను, రైతు కూలీలను పరామర్శించిన బిజెపి నాయకులు. పెసర పంట పండించిన రైతులు బాధలు వర్ణాతీతం. ఒక రైతు ఎనిమిది ఎకరాలు ఏస్తే ఎకరానికి ఎనిమిది బస్తాలు అంటే 8 క్వింటాల్ పెసర పండింది. అందులో సగం కూలీలకు సగం రైతుకు అని వారి బాధలు చెప్పుతుంటే ఎంతో బాధ వేసింది. మళ్లీ వ్యవసాయం చేయాలంటే పెట్టుబడులు లేవని ఎంతో కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ పరిస్థితిని ప్రభుత్వాలు తెలుసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారుఈ కార్యక్రమంలో మండల ప్రబారి మందడపు సుబ్బారావు, ముఖ్యఅతిథి మేకల నాగేంద్ర, బిజెపి మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## అదనపు నియంత్రక ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




మండల పరిధిలోని నాగులవంచ సబ్ స్టేషన్ పరిధిలో సీతంపేట పీడర్లో 11 లక్షల విలువచేసే అదనపు నియంత్రకను విద్యుత్ శాఖవారు ఏర్పాటు చేసినారు. దీనివల్ల 35 మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమన్న చోట విద్యుత్ నియంత్రికులను ఏర్పాటు చేస్తున్నట్లు నాగులవంచ సబ్ స్టేషన్ ఏఈ ఉమామహేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, విద్యుత్ సిబ్బంది రమేష్, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో పేద ప్రజలు అభివృద్ధి..

**నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం**

**1500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



కాంగ్రెస్ ప్రజా పాలనలోనే పేద ప్రజల అభ్యున్నతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కొనసాగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ నిర్మాణ పనులకు ప్రారంభించారు. 10 లక్షల వ్యయంతో అంగన్వాడి కేంద్రం, 20 లక్షలతో గ్రామ పంచాయతీ నూతన భవనం మంజూరు చేశారు. అదేవిధంగా తుంగతుర్తిలో గత కొంతకాలంగా ప్రారంభానికి నోచుకోని నూతన ఎస్టీవో భవనాన్ని ప్రారంభించారు. పేదల కోసం పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ... గడిచిన 18 నెలల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో సుమారు 1400 కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులు కొనసాగినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, మా లక్ష్మి పథకం, కళ్యాణ లక్ష్మి, ఉచిత రేషన్ కార్డు, నియోజకవర్గంలో సుమారు 3500 పై చిలుకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీకి శ్రీకారం చుట్టి ఒక ఇంటికి ఐదు లక్షలు చొప్పున ఖర్చు చేసి, పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. ఒక్క బండరామారం గ్రామం లోనే 4 కోట్ల పై చిలుకు అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం 20 మంది పేదలకు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టు రానున్న రోజుల్లో దళితుల కోసం ఎస్సీ కమ్యూనిటీ హాల్, డబల్ రోడ్డు, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఓ రైతు ఎస్సారెస్పీ జలాలు వస్తాయని అడగగా, తక్షణమే సంబంధిత ఎస్. ఈ తో ఫోన్లో మాట్లాడి, పది రోజుల్లో ఎస్సారెస్పీ జలాలు వారం రోజుల్లో వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రేగటి రవి గౌడ్ మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం తెలంగాణ ప్రజలకు పథకాల పేరుతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోకుండా నామమాత్రపు ,ఆరు గ్యారంటీల పథకాల అమలు చేస్తూ, అధికారం కోసం ఆర్ గ్యారంటీలను నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను మర్చిపోయిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు కనీసం 30% కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోగా తామేదో రైతుల కోసం పోరాటం చేస్తున్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి తీరాలి.అలాగే తెలంగాణ రైతులను సకాలంలో యూరియా బస్తాలను అందజేయకుండా కాలయాపన చేస్తూ వ్యవసాయంపై ఆధారపడిన రైతులనుహొఇలా ఎరువుల కోసం వ్యవసాయ సంఘాల చుట్టూ రైతులను తిప్పుకోవడం సరికాదని వెంటనే రైతులకు సరిపడా యూరియాను,హొరైతు సంఘాలను ఏర్పాటు చేస్తూ రైతులకు అందజేయాలి.
ఆడపిల్లకు పెళ్లి చేస్తే కళ్యాణ లక్ష్మి ,పథకంలో భాగంగా తులం బంగారం పేరుతో అలాగే మహాలక్ష్మి వ్రతం లో భాగంగా నెలకు 2500 ఇవ్వకుండా తెలంగాణ ఆడపడుచులను మోసం చేస్తున్నారని. అంతేకాకుండా నిరుద్యోగ యువతకు విద్యార్థులకు విద్యా భరోసా ఉద్యోగుల పేరిట కాలయాపన చేస్తుందని ఇంకా ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందజే యాలని ఈ సందర్భంగా భిక్కనూర్ ఎమ్మార్వోకార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఎమ్మార్వో సునీత,కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అతెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్, కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి ,జిల్లా జనరల్ సెక్రటరీ నరేందర్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బసవ రెడ్డి, యాదగిరి గౌడ్ ,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ రెడ్డి ,గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేసిన మండల బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలంలో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ముఖ్యంగా మండలంలో పలు గ్రామాలలో అనేక రోడ్డు సమస్యలపై, అలాగే చింతకాని మండలానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, తిమ్మినేనిపాలెంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని,గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,సైడ్ కాలువలు పూడికలు తక్షణమే పరిష్కరించి ఉన్నత అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చింతకాని మండలంలో సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మేకల నాగేంద్ర గారు హాజరయ్యారు.అలాగే ప్రబారి మందడపు సుబ్బారావు, కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, నాయకులు అనగానే రామారావు,చెన్నూరి నాగచారి, ఉపాధ్యక్షులు మెట్టెల హేమంత్, కొండా వెంకన,బక్కా సత్యమూర్తి, యువమోర్చ అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, పులి ప్రవీణ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించిన షైన్ హై స్కూల్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల షైన్ హై స్కూల్‌లో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎలక్షన్స్ ని నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నిర్వహించారు. పిల్లలు వివిధ కేటగిరీస్ కు నామినేషన్స్ వేయడం జరిగింది... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, ఈ ఎలక్షన్స్ వల్ల పిల్లల్లో ఎలక్షన్స్ మీద అవగాహన పెరుగు తుందని, వాళ్లకు సొసైటీ పట్ల భాద్యతలు తెలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొప్పుల బుచ్చయ్యకి ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మధిర ఆత్మకమిటీ డైరెక్టర్, చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు తండ్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొప్పుల బుచ్చయ్యకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ మడిపల్లి భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
24-08-2025


# అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పనులు వేగ వంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# యూరియా లేక ఇబ్బందులు..

## కొన్ని షాపులలో యూరియా ఉన్న లేదని రైతులను తిరిగి పంపిస్తున్న వైనం

## ఎన్నోసార్లు వార్త కథనాల్లో వచ్చిన పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ లేజర్ షాపులలోయూరియా కోసం రైతుల తిప్పలు అన్ని ఇన్ని కావు. ఫెర్టిలైజర్ షాపుల చుట్టూ తిరిగి పడిగాపులు కాస్తున్న యూరియా దొరకట్లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అయినా పట్టించుకోని అధికారులు, యూరియా కావాలంటే ఏదో ఒకటి కొనాల్సి వస్తుంది. రైతులకి అవసరంలేని ప్రోడక్ట్ ఏదో ఒకటి అనుసంధానం చేసి ప్రవేట్ మందులు దుకాణాలు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు ఏడి, ఏవో లు దీనిపై స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సిపిఎస్ విద్రోహ దినం.. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



సిపిఎస్ విద్రోహదినం/బ్లాక్ డే సందర్భంగా బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు శనివారం నాడు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్బంగ ఎస్సీ ఎస్టీఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ% అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో ఉండే సిపిఎస్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అందుకని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో సెప్టెంబర్ ఒకటి నా ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు హైదరాబాద్ లో నాంపల్లి లోని పబ్లిక్ గార్డెన్ లో లక్షమందితో నిరసన తెలియ చేయడానికి ఉద్యోగులు ఐక్యంగా కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగోపి,చైతన్య,సత్యనారాయణ, తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గత నెల రోజులనుండి ఆరోగ్యం బాగాలేక ప్రజాక్షేత్రంలోకి రాలేకపోయారు చికిత్స నిమిత్తం సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలొకి వస్తున్న సందర్భంలో ఆయురారోగ్యాలతో బడుగు బలహీన వర్గాలకు సేవా చేయాలని కోరుతూ చెన్నూరు పిసిసి సభ్యులు నూకల రమేష్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రేమ్ సాగర్ రావు ఎల్లప్పుడూ నిండు నూరేండ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నామని నూకల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి నయీం, జిల్లా ప్రధాన కార్యదర్శి రెవెల్లి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్, యువజన నాయకులు నడిగోట నరేందర్, కోప్పర్తి నవీన్,రంజిత్, అనిరుద్, సుద్దాల విజయ్, బంగారి అశోక్, అక్బర్, ఉప్పులేటి సంతోష్ ,బొద్దుల సురేష్, చందు, నరేష్ ,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ ఆస్పత్రి మూసివేయాలని సిపిఎం డిమాండ్

## డాక్టర్లు లేక అసిస్టెంట్ల చేత చికిత్స - డిఎంహెచ్ఓకి ఫిర్యాదు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న సెవెన్ హిల్స్ ఆస్పత్రిని శాశ్వతంగా మూసివేయాలని, యజమాన్యం డాక్టర్లపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బాన్సువాడ సిపిఎం నాయకులు డిఎంహెచ్ఓకి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. డాక్టర్లు లేకపోయినా వారి పేర్లతో ఫ్లెక్సీలు వేసి, అసిస్టెంట్ల చేత చికిత్స చేయిస్తున్నారని ఆరోపించారు. ఎముకల వ్యాధి చికిత్సలో అసిస్టెంట్ల చేత సిమెంట్ పట్టీలు, కే-వైర్లు వేయించడం, తీయించడం జరుగుతోందని పేర్కొన్నారు. తగిన ఆధారాలు సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామని, అమాయకుల ప్రాణాలు కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ మహోత్సవానికి ఆహ్వానం

## బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘ నాయకులను కలిసిన గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



రాజాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని గ్రామ అంబేద్కర్ సంఘ నాయకులు, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘ నాయకులను ఆహ్వానించారు. సహాయ సహకారాలందించడానికి ముందుంటామని, భూమి పూజకు తప్పకుండా హాజరవుతామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట్, మల్లూరు, మన్నే, గైని, న్యాలకంటి, గున్న, బేగరి గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో శనివారం నాడు పొలాల అమావాస్య వేడుకలను రైతులు ఘనంగా నిర్వహించారు. పశువులను పూజించే గొప్ప పండుగ ఎడ్ల పండుగ. అన్నదాత, రైతన్న రాజులకు పొలాల అమావాస్య వేడుక ఎంతో పవిత్రమైంది. పాడి పంటలు దినదినంగా అభివృద్ధి చెంది, రైతులందరికీ కుటుంబాలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య, భోగభాగ్యాలతో, నిత్యం సూర్య కాంతి వలె రైతన్నల జీవితాలు వెలుగొందాలని కోరుతూ పశువులను అందంగా అలంకరించి పాత బాన్సువాడ హనుమాన్ ఆలయం, బేతాళ స్వామి ఆలయం, శ్రీరామ మందిరం ఆలయాల చుట్టూ తింపి ప్రత్యేక పూజలు చేశారు. పశువుల కాపరులు ఉపవాస దీక్ష పాటించి పశువులకు పూజించి ఆశీర్వాదాలు తీసుకోవడం గత కొన్ని సంవత్సరాల నుండి వస్తున్న గొప్ప ఆచారం. పశువుల ప్రదర్శన తిలకించడానికి గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సూర్యకాంత రావు, డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ముదిరెడ్డి జలపతి రెడ్డి, దాసరి శ్రీనివాస్, ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, చీకట్ల రాజు, వడ్ల శివ, పోల్కం సురేష్ తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజల అత్యవసర సమస్యలను పరిష్కరించాలని వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రంఇవ్వడంజరిగింది.బాన్సువాడ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలని శనివారం మండల తహసిల్దార్ వరప్రసాద్ కు భాజపా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను మోసం చేసిందని, ఆరుగ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని, ప్రజల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచకపోవడంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తామని ఇప్పటివరకు రైతులకు అందలేదని, ఇప్పటికైనా గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనేపరిష్కరించాలని .గ్రామాలలో దోమల బెడద, కుక్కల బెడద, కోతులబెడదలనినివారించాలని.లేనిపక్షంలో భాజాప ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, బిజెపి రూరల్ మండల్ ఇన్చార్జ్ చిదుర సాయిలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూప్తి శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చీకట్ల రాజు, మండల ప్రధాన కార్యదర్శి దత్తు కుమార్ మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా, బిజెపి నాయకులు నాగరాజు, సాయి రెడ్డి, లక్ష్మణ్ ,సంతోష్ దత్తు, హనుమాన్లు ,సురేష్ ,సందీప్, ప్రకాష్ ,మోహన్ ,విశ్వనాథ్, గణేష్, తదితరులు, పాల్గొన్నారు.



# ఓంశాంతి నిలయానికి మొరం, ఇసుక విరాళం

## కౌసల్య దేవి ఫౌండేషన్ సహకారం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండల కేంద్రంలోని ఓంశాంతి నిలయానికి కౌసల్య దేవి ఫౌండేషన్ సహకారంతో 30 ట్రాక్టర్ల మొరం, 38 టన్నుల ఇసుక అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూనివర్సల్ ఉమెన్స్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పెద్ద బచ్చ గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి మున్ముందు ఉన్నత పదవులు పొందాలని ఓంశాంతి ప్రముఖులు, కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డుల ఉత్తరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసిన జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలోని ప్రధాన తపాలా కార్యాలయం బిసి డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు తపాలా బాక్స్ లో వేసిన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో మేము అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్రీకరిస్తామని అన్నారు.మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని అన్నారు,ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అన్నారు.ఐదేళ్లలో బీసీ సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని అన్నారు.ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని అన్నారు.అన్ని జిల్లా కేంద్రాల్లో 50 కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో బిసి భవనాలు నిర్మిస్తామని తెలిపారు. హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవు కేవలం బీసీల ఓట్లు దండుకోవడానికి మాత్రమే బీసీలకు అనేక హామీలు ఇచ్చారని భావించారు. ఇప్పటికైనా బీసీ డిక్లరేషన్ హామీలను తూచా తప్పకుండా 100% అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం ముందుకు తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందట ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, తుల మధుసూదన్, గజ్జెల్లి వెంకన్న, అశోక్ వేముల, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, రామిళ్ళ నరేందర్ న్యాయవాది, ఆరెందుల రాజేశం, రాగి రాజేష్, దగ్గురి రాజన్న తదితరులు పాల్గొన్నారు.





since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
24-08-2025


# రైతు - కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బెల్లంపల్లి మండల, కన్నాల గ్రామ ఎర్రగుంటచెరువు కు గండి కొట్టిన తిరుమల వెంచర్ (తిరుమల హిల్స్) రియల్ ఎస్టేట్ యజమాన్యం పై ఈరోజు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం రైతు-కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అందజేశారు.బెల్లంపల్లి మండలం, కన్నల, గ్రామపంచాయతీ, పరిధి లో దాదాపు 6, దశాబ్దాలకు పూర్వం నుండి ఎర్ర చెరువు ఉంది.ఈ చెరువు కింద దాదాపు 50,60, ఎకరాలకు పైగా పొలాలు ఉండడంతో, మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారు మేతకు వెళ్లిన పశువులు, మేకలకు నీరు, పచ్చిక గడ్డి ఉండేది. భూగర్భ జలాలు పెరగడానికి దోహదపడేది. ఇంతే కాకుండా చెరువు కట్ట వెంట 20,30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి కళ్ళు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవి చెట్లను కూకటి వేళ్ళతో పీకి పారవేశారని తెలిపారు. అటువంటి చెరువును తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020-21, కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జెసిబి ఇలా సహాయంతో కూల్చి గండి కొట్టడమే కాకుండా, చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారు. మత్స్యకారులు, గీత కార్మికులు, గ్రామ రైతులు, రెవెన్యూ,ఇరిగేషన్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదు అన్నారు. ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవు అని పత్రాలలో తెలిపారు. ఈనెల 18న రైతు ప్రజా సంఘాల ఫిర్యాదు, మాజీ సర్పంచ్



గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు, కలెక్టర్ ఆదేశాలు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన తో యంత్రాంగం కదిలి గత నాలుగు రోజులుగా సర్వే జరుపుతున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడు పట్టుకోలేడుఅన్నట్టు, ఈ చెరువు భవిష్యత్తు సర్వే అధికారులపై ఇరిగేషన్ అధికారులపై ఆధారపడి ఎర్రగుంట చెరువు భూమి 11 ఎకరాలు సర్వేనెంబర్ 45, లోనే చూపించి, చెరువులకు నీరు వచ్చే కెనాల్ కాలువ మాత్రం వేరే సర్వే నంబర్ నుండి దాని పరిగణలోకి తీసుకోకుండా అదేవిధంగా సర్వే కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఎర్రగుంట చెరువుకు కబ్జా ప్రమాదం పొంచి ఉంది.

మాజీ ఎమ్మెల్యే ఏకంగా డి ఎం ఎఫ్ టి నిధులతో ఈ వెంచర్ కు రోడ్డు కూడా వేయించారు. ఈ వెంచర్ లో ఆయనకు ఇల్లు కూడా ఉంది వ్యాపారి ఈ చెరువు విషయంలో మాట్లాడిన అందరిని డబ్బులతో ప్రాలోభ పెట్టి కొనేశారు, గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వారు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు లొంగిపోయారని అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం అనేది వారి లొంగుబాటును తెలియజేస్తుందని అన్నారు.ఎర్ర చెరువు మత్తడి ధ్వంసం, కట్ట ధ్వంసం, భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు ధ్వంసంనికి, చెరువు భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రైతు-కార్మిక సంఘాల ఐక్యవేదిక సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణి రామ్ సింగ్ (తెలుగుదేశం బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు) చాంద్ పాషా (సిపిఐ)రాష్ట్ర నాయకులు (గోగర్ల శంకర్)ఏ ఐ కే కే ఎస్ రాష్ట్ర కార్యదర్శి అంబాల మహేందర్ రాష్ట్ర నాయకులు (ఎస్ జి కే ఎస్) గోడిసెల లక్ష్మి, దుగుట రాజకుమార్,ఎస్ జి కే ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, చొప్పదండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం..

## విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శనివారం కేంద్రీయ విద్యాలయంలో నేషనల్ స్పేస్ డే సందర్భంగా విద్యార్థులు ప్ల కార్డులు ఉపయెగించి వివిధ రకాల రాకెట్లు నమూనాలు ప్రదర్శించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. భారతదేశం ప్రతి సంవత్సరం ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటుందన్నారు. 2023లో చంద్రయన్ -3 చంద్రుని దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని దేశమంతా జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన పరుచుకొని దేశానికి సరికొత్త సైన్స్ ప్రయోగాలు సృష్టించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

# సింగరేణి కార్మికులకు వెంటనే లాభాలవాటా చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సంస్థకు గత ఆర్థిక సమస్యలు 2024 - 25 లో వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి ఇంజనీరింగ్ మైనర్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరం ముగిసి, ఐదునెలలైనా లాభాలు ఎంత వచ్చాయనే విషయాన్ని కూడా ఇంతవరకు ప్రకటించలేదని తెలిపారు. కార్మికుల కృషి తోనే సింగరేణికి లాభాలు వస్తున్నందున కార్మికుల సంక్షేమం దృష్ట్యా వెంటనే ఈ నెలలోనే కార్మికులకు లాభాల వాట చెల్లించాలని డిమాండ్ చేశారు. దాదాపు లక్ష్యాన్ని చేరుకున్నా రమారమి 5 వేల కోట్ల రూపాయల వరకు లాభాలు వచ్చాయనే అంచనా ఉన్నా, ఇంకా లాభాలను ప్రకటించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఒకవేల పంచాయతీ ఎన్నికలు వచ్చి, ఎన్నికల కోడ్ వల్ల ఆపితే ఆ పాపం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలదేనని సింగరేణి కార్మికులు గుర్తించాలని వారు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అభివృద్ధిలో ముందుకు పోవాల్సిన సంస్థ , వెనక్కు పోవడం జరుగుతుందని ఆరోపించారు. తెలంగాణ రాకముందు 1,16,000 మంది కార్మికుల నుండి నేడు 39 వేలకు దిగజారిందని, తెలంగాణ రాకముందు 35 గనులుంటే నేడు 19 గనులే మిగిలాయని, వీటన్నింటినీ సైతం ఎత్తివేసే ప్రమాదం ఉందని తెలిపారు. కొత్తగనులు, కొత్తపనుల కోసం అన్ని యూనియన్లు సంఘటితంగా పోరాటాలకు సిద్ధం



కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకులు వెల్ది సుదర్శన్, బోనాల శ్రీనివాస్ ,ఎర్ర శ్రీనివాస్ రెడ్డి , చొప్పరి రామస్వామి , థామస్ , ప్రభాకర్, పులిపాక గట్టయ్య , సంతోష్ లు పాల్గొన్నారు.

# మండపాల వద్ద రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయండి

## తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-


మందమర్రి పరిసర ప్రాంతంలో రాబోయే వినాయక చవితి నవరాత్రులు లో వినాయక మండపాల వద్ద రక్తదాన శిబిరాలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాల వద్ద యువజన సంఘాలతో భక్తులతో పలు సేవా సంస్థలతో రక్తదాన శిబిరాలు నిర్వహించి మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్న తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రాణభిక్ష పెట్టాలని తలసేమియా వ్యాధిగ్రస్తుల తరపున కోరారు. మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 822 మంది రక్తం ఎక్కించుకుంటూ వైద్యము అందుతుందని అన్నారు. వారందరికీ రక్తము దొరకటం లేదు బ్లడ్ బ్యాంకులో రక్త నిలువలు లేకుండా పోయినవి కావున ఈ వ్యాధిగ్రస్తులు రక్తం దొరకక మృత్యువతో పోరాడుతున్నారు. వారందరికీ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఉచితంగా రక్తం ఎక్కించుకుంటూ వైద్యము చేస్తున్నారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, కిడ్నీ డయాలసిస్ పేషెంట్లకు, రక్తహీనత కలవారికి, అత్యవసర ఆపరేషన్లు చేసుకునే వారికి రక్తం అవసరం ఉన్న ప్రతి పేషెంట్ కు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు మాత్రమే అందరికీ రక్తము ఉచితంగా అందించే జిల్లావ్యాప్తంగా ఏకైక బ్లడ్ బ్యాంకు రెడ్ క్రాస్ సొసైటీ మాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లాలోని వినాయక మండపాలు నిర్వహించే యువజన సంఘాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు వారు రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు.

# నవభారత సాక్షరత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వయోజన విద్య కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉల్లాస్, నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో




విజయవంతం చేసే విధంగా మండల విద్యాధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, డిఆర్పిలు జనార్ధన్, సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

## ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



గని ఆవరణంలో రక్షణ, ఆసుపత్రిలో వైద్యం సరిగ్గా అందినప్పుడు కార్మికుని జీవితం ఆనందమయం అవుతుందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. గని స్థాయిలో అధికారులు కార్మికుని రక్షణ కోసం, ఆసుపత్రుల్లో వైద్యులు ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. శనివారం మందమర్రి లోని కేకే డిస్పెన్సరీ లో జరిగిన ప్రశంస పత్రాల జారీ కార్యక్రమం లో పాల్గొని ఉద్దేశించి ప్రసంగించారు. గనులలో కష్టపడి పనిచేసి, అనారోగ్యం తో ఆసుపత్రికి వస్తే మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఆసుపత్రి సిబ్బంది మంచి అనుకూలమైన వైద్యం అందించి మంచిపేరు తీసుకురావాలని కోరారు.మందమర్రి ఏరియా కార్మికుల వైద్య సమాచారం తో కూడినసుమారు 40 వేల" ఓ " ఫాంలు హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ లోనికి అప్లోడ్ చేసిన నక్క సుష్మ, స్టాఫ్ నర్స్(కాంట్రాక్ట్), నడిమెట్ల సాహిత్య(జనరల్. అసిస్టెంట్)లకు ప్రశంసాపత్రాలు అందజేసిన అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (సివిల్) రాములు, సీనియర్ పర్సనల్ మేనేజర్ శ్యామ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వారారావు, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీజ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసిన మొటాటిరెడ్డి నూతన కార్యవర్గం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ పట్టణ మోటడి రెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సంఘ సభ్యులు నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, సంఘాన్ని మన మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణ మొటడి రెడ్డి సంఘం అధ్యక్షుడు గాధరి సంజీవరెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి మోతే నవీన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, మురళి రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ రెడ్డి, జగన్ రెడ్డి, గంగారెడ్డి, రవీందర్ రెడ్డి, సంఘ సలహాదారుడు గుడిపల్లి నాగిరెడ్డి అన్నం సతీష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, హన్మేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "భవిష్యత్తు సేవలకు ఈ శిక్షణ మైలురాయిగా నిలవాలి"

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ ల శిక్షణా కార్యక్రమం భవిష్యత్తు సేవలకు ఈ శిక్షణ మైలురాయిగా నిలవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆకాంక్షించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లశిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విఐపి ల భద్రతా నేపథ్యంలో సేవలు అందించే పి ఎస్ ఓ ల పాత్ర అత్యంత ముఖ్యమైనదన్నారు. కావున మీ నైపుణ్యాలను మెరుగుపరచడానికి, అత్యాధునిక విధానాలపై అవగాహన కల్పించడానికి, ఇంకా అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై స్పష్టత ఇవ్వడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ శిక్షణలో మీరు పొందే జ్ఞానం, అనుభవం మీ బాధ్యతల్ని మరింత సమర్థంగా నిర్వర్తించేందుకు దోహద పడుతుందని చించారు. ప్రతి పి ఎస్ ఓ అధిక నైపుణ్యంతో, పట్టుదలతో, నిబద్ధతతో ముందుకు వెళ్ళడానికి ఉపయోగ పడుతుందన్నారు. మీ భవిష్యత్తు సేవలకు ఈ శిక్షణ మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. కావున ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రతీ పి ఎస్ ఓ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఏ ఆర్ ఏ. రామచంద్ర రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, తిరుపతి, సతీష్, శేఖర్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించినటువంటి కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని ఒక గొప్ప మేధావిని పోరాట స్ఫూర్తిని ఇచ్చిన గొప్ప నాయకుడిని నేడు దేశం కోల్పోయిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు ఏఐటీయూసీ బ్రాంచి జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ లు అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి మందమర్రి పార్టీ కార్యాలయం వద్ద, పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ యూనియన్ నాయకులు బండారి రాజేశం, సివి రమణ రావు,సట్ల కొండయ్య, ఎండి రసూల్, జెట్టి మల్లయ్య, రాజేష్ యాదవ్, ప్రేమ్ లాల్, ఆంటోని దినేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
24-08-2025
6

# ఏఐఎస్ఏ విద్యార్థి సంఘానికి రాష్ట్రవ్యాప్తంగా మూకుమ్మడి రాజీనామాలు

### తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ పేరుతో కొత్త అజెండా

### వెల్లడించిన రాష్ట్ర నాయకులు కిరణ్, అలీ సాగర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ విద్యార్థి సంఘ నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిరణ్, అలీ సాగర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ గా వివిధ జిల్లాల్లో విద్యారంగ సమస్యల పట్ల చురుకుగా విద్యార్థి ఉద్యమాలు నిరంతరం నిర్వహిస్తున్న క్రమంలో పార్టీలో రాష్ట్ర నాయకత్వాన్ని కాదని ఆంధ్ర పెత్తనం మొదలైందన్నారు. దాంతో విద్యార్థి సంఘానికి సలహాదారుడిగా వ్యవహరించే తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఈ ఆంధ్ర పెత్తనంతో ఇబ్బంది పాలవుతుందన్నారు. ఇది చాలనట్లు ఈ ఆంధ్ర నాయకుడి పెద్ద పెత్తనం విద్యార్థి సంఘం పైకి మరళి విద్యార్థి సంఘాన్ని సైతం అనేకమార్లు వ్యక్తిత్వ విలువలు కించపరిచే విధంగా మాట్లాడటం, కేవలం తాము చెప్పిన కార్యచరణలు చేయాలనటం, కార్పొరేట్ విద్యాసంస్థలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తుంటే అడ్డుపడటం, అంతేకాకుండా పార్టీ కార్యదర్శి మాపై మీ పెత్తనం ఏంటని విద్యార్థి నాయకుల్ని హింసించొద్దని చెప్పినప్పటికీ నేను సెంట్రల్ కమిటీ అని, పైగా ఆంధ్రాలో సీనియర్ లీడర్నని, అటు పార్టీ సెక్రటరీని ఇటు విద్యార్థి సంఘ నాయకుల్ని ఇష్టరీతిలో మాట్లాడడం, మీది తెలంగాణ స్టేట్ అయినప్పటికీ మొత్తం నేను చెప్పింది నడవాలి అంటూ ప్రతిసారి రాష్ట్ర కమిటీ ఒక కార్య చరణం అనుకుంటే ఆయన వచ్చి మరొక కార్యచరణ చెబుతూ.. లేదంటే ఉద్యమాలు ఆపండి అని ఆయననే చెబుతూ మళ్లీ చేయండి అని ఆయననే చెబుతూ మళ్లీ ఆపండి అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ ఐసా రాష్ట్ర నాయకత్వం కూడా ఆయన అజమాయిషిని తట్టుకోలేక విసిగిపోయి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాల నాయకులు, రాష్ట్ర కమిటీ మొత్తం ముక్కుమ్మడిగా రాజీనామాలు చేయడంతో తెలంగాణలో ఐసా విద్యార్థి సంఘం లేకుండా పోయిందన్నారు. దయచేసి తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా రాజీనామాలు చేసిందని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని, అదేవిధంగా రాజీనామా చేసిన తెలంగాణ రాష్ట్ర నాయకత్వం రాజీనామాల అనంతరం విద్యారంగ సమస్యలపై పోరాడేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా రాజీనామా చేసిన ఐసా నాయకత్వం మొత్తం టి ఎస్ ఏ పేరుతో నూతనంగా తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ గా ఏర్పడి రాష్ట్ర నాయకత్వం మొత్తం కూడా విద్యారంగ సమస్యలపై కొత్త ఎజెండాను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

## “సోషల్ వర్క్‌లో సీ. హెచ్. ప్రగతికి పీహెచ్డి ప్రధానం”

### డాక్టరేట్ ప్రకటించిన ఓయూ సీనియర్ ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ చంద్రశేఖర్,

### తెయూ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్ పల్లి




తెలంగాణ యూనివర్సిటీ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ లో రీసెర్చ్ స్కాలర్ సీ. హెచ్. ప్రగతికి పీహెచ్డీ అవార్డు ప్రధానం చేశారు. రీసెర్చ్ సూపర్వైజర్ డాక్టర్ రాజేశ్వరి పర్యవేక్షణలో “ఏ స్టడీ ఆన్ ఆటిట్యూడ్ ఎమాంగ్ స్టూడెంట్స్ టువార్డ్స్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ప్లానింగ్ ఇన్ కేజీబీవీ’స్ నిజామాబాద్ జిల్లా” అనే అంశంపై రీసెర్చ్ స్కాలర్ సీ. హెచ్. ప్రగతి పరిశోధన చేశారు. పీహెచ్డీ ఫైనల్ వైవా విజయవంతం కావడంతో పర్యవేక్షకులుగా వచ్చిన ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ చంద్రశేఖర్, తెలంగాణ యూనివర్సిటీ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్ డాక్టరేట్ ప్రకటించారు. కేజీబీవీలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఆ విద్యా సంస్థలపై క్షేత్రస్థాయిలో విజయవంతంగా పరిశోధన చేసిన సీ. హెచ్. ప్రగతిని ఈ సందర్భంగా అభినందించారు. కాగా ప్రస్తుతం ప్రగతి నిజామాబాదులో సోషల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీలో జువాలజీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. పీహెచ్డి వైవా కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ అంజయ్య, గైడ్ సూపర్వైజర్ డాక్టర్ రాజేశ్వరి, సోషల్ వర్క్ టీచింగ్ సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపానికి ఇరువైపులా దారి విడిచి మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి

### పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

వినాయక చవితి సందర్భంగా మండపానికి ప్రక్క నుంచి అంబులెన్స్, సామాన్య ప్రజానీకం వెళ్లడానికి దారి వదిలి ఉంచాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. ఈ సందర్భంగా నగరంలోని ఖలీల్ వాడి లోని రవితేజ గణేష్ మండపనికి ఇరువైపులా దారి ఏర్పాటు చేయించారు. అత్యవసర సమయాలలో అంబులెన్స్ లు వెళ్లడానికి ఎక్కడ ఇబ్బందులు కలిగించకుండా, సామాన్య ప్రజలకు, నడకదారిన వెళ్లే ప్రజలకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా గణేష్ మండపాలు రోడ్లపై ఏర్పాటు చేసేవారు మండపానికి ఎడమ, కుడి వైపున రహదారి వదిలి తమ గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో సంబంధిత అధికారులు తమ పరిధిలోని గణేష్ మండపాల యాజమానులకు, సంబంధిత ఆర్గనైజర్లకు సూచించారు. ఇందులో భాగముగానే నిజామాబాద్ నగరంలో గల ఖలీల్ వాడిలో గల రవితేజ గణేష్ మండపం వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశానుసారం రోడ్డు మధ్యలో గణేష్ మండపం ఏర్పాటు చేసిన ఇరువైపుల వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అద్వర్యంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది మండపం ఇరువైపులా గల హాస్పిటల్ బోర్డ్స్, మెట్లు, పోల్స్ తొలగించి వాహనములు రావడానికి, వెళ్ళడానికి దారి ఏర్పాటు చేశారు. కావున ప్రజలు గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసే ముందు దారిలో ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని, దారిలో ఏర్పాటు చేసినట్లయితే రోడ్డుకు ఇరువైపులా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అసౌకర్యం కల్పించకుండా, అంబులెన్స్ వెళ్లడానికి దారి విడిచి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎల్లప్పుడు ప్రజలందరూ సంబంధిత పోలీసు వారికి సహకరించాలని మనవి చేశారు.




# ఇద్దరు ఏఎస్ఐలకు ఎస్సైపి లుగా ప్రమోషన్

### అభినందించిన పోలీసు కమిషనర్ సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు ఏ ఎస్ ఐ ల నుంచి ఎస్ఐపి లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యను పూర్వకంగా కలిశారు. గత కొంతకాలంగా ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న వీరు ఎస్ఐపీలుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన ఎస్సై లకు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిలో కె. గంగాధర్ ఏ.ఎస్.ఐ మాక్లూర్ పోలీస్ స్టేషన్ నుంచి జగిత్యాల ఎస్సైగా ప్రమోషన్ పొందారు. అదేవిధంగా కే. రమేష్, ఏ.ఎస్.ఐ నిజామాబాద్ 5వ టౌన్ నుంచి నిర్మల్ కు ఎస్సైగా పదోన్నతి పొందారు.

# అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే పనులు

### రాష్ట్ర ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయడం అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే జరగాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న అన్నారు. శనివారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ల సమావేశం జరిగింది. ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో వివిధ మరమ్మత్తు పనులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్, ప్రిన్సిపల్ జాయింట్ అకౌంట్ తెరవాలన్నారు. మరమ్మతులు, అభివృద్ధి పనులు అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేయాల్సింటుందన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా ఆన్లైన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలకు రాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు కళాశాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో కళాశాలలలో చేరిన విద్యార్థుల డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల యు డైస్ పూర్తి చేయాలని అలాగే అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో ఫిజిక్స్ వాలా ఆన్లైన్ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి జో ఆదేశించారు. అలాగే అన్ని కళాశాలలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంచేందుకు వారంలో ఒకరోజు కచ్చితంగా క్రీడలను నిర్వహించాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అకడమిక్ సెల్ ప్రతినిధి శ్రీ నర్సయ్య, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు. శనివారం ఉదయం జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారి దాసరి వడ్డెన్న తో పాటు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్, డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యాబోధన జరుగుతున్న తీరు, కళాశాలలో ఇంటర్ బోర్డు సూచించిన మేరకు నిర్వహణ తో పాటు అకడమిక్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయా కళాశాల ల ప్రిన్సిపల్ లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయ ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జిల్లాలోని అన్ని మండల తహసీల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రాలు పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరళీ కృష్ణవేణి, బట్టు బద్రీనాథ్, రాష్ట్ర బాధ్యులు రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, వరప్రసాద్, వివిధ మండలాల బాధ్యులు, జిల్లా బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంగుతున్న నాగన్ పల్లి బ్రిడ్జి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం నాగన్ పల్లి వాగు పై నిర్మించిన వంతెన నాణ్యత పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతర్ రాష్ట్ర రహదారి నిర్మాణం లో భాగంగా వాగు పై వంతెన నిర్మాణం చేపట్టారు. సంవత్సరం గడువక ముందే వంతెన పనులపై వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన కుంగినట్లు తెలుస్తుంది. వంతెన చివర ఓ వైపు పగుళ్ళు రావడం తో వాహన దారుల ఆందోళన మరింత పెరిగింది. నిత్యం వందల సంఖ్య లో వాహనాలు ఈ వంతెన పై రాక పోకలు సాగిస్తూ ఉంటాయి.వంతెన పరిస్థితిని శుక్రవారం అధికారులు పరిశీలించినట్లు తెలుస్తుంది.

# దిల్ ఖుష్ నగర్ బస్తీకీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి...

### సీపీఎం పార్టీ జీడిమెట్ల బస్ డిపో దగ్గర ధర్నా..

### సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ మండలం దిల్ ఖుషి నగర్ లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా వస్తున్న ఆర్టీసీ బస్సు సీసీ రోడ్ల పనుల నిర్మాణం నెపంతో ఆర్టీసీ బస్సు సౌకర్యాలను నిలిపివేశారు. సిసి రోడ్లు పూర్తయి సంవత్సర కాలం అవుతున్న ఆర్టీసీ బస్సు పునరుద్ధరించడంలో జీడిమెట్ల బస్ డిపో వైఫల్యం ఉంది. జీడిమెట్ల బస్ డిపో వెంటనే స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దిల్కుష్ నగర్ ప్రజానీకాన్ని అందర్నీ పోగుచేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. గతంలో కూడా పోరాటం చేసి బస్సు సౌకర్యం కల్పించుకున్నామని, మరో పోరాటం చేసి, దిల్కుష్ నగర్ కి బస్సు వచ్చే వరకు సిపిఎం పార్టీ తరపున పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, మాధవి లత, నూర్జాన్, స్వాతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు...

# ఏసీపి ఆధ్వర్యములో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధి,మహాలక్ష్మి కాలని లో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో సబ్డివిజన్ సీఐలు,ఎస్ఐలు, సిబ్బందితో కలిసి,కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది .స్థానిక మహాలక్ష్మి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ, పోలీస్ సేవలను ప్రజలకు మరింత దగ్గరకు తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ప్రజలు సైబర్ నేరాలా బారినపడకుండా జాగ్రత్త వహించాలని, అలాగే రోడ్డు భద్రత తూచ తప్పకుండా పాటించాలని తెలియజేశారు.ఎవరుకూడా గంజాయి,మత్తుపదార్థాల జోలికి పోయి, జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైన గుర్తుతెలియనివారు, అనుమానితులు సంచరించినట్లయితే, వెంటనే పోలిస్టేషన్ కు సమాచారం అందించాలని,రానున్న వినాయక నవరాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఒకటవ సీఐ రఘుపతి,మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్,కాలనీ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-08-2025)1234_times of varha main (13-2).qxd 8/24/2025 8:20 AM Page 7



# జాన్కంపేట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ..

### అష్టముఖ పుష్కరిణిలో భక్తుల పుణ్యస్నానాలు...
### 30వేలకు పైగా భక్తుల దర్శనాలు...
### ఏసీపీ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





నిజామాబాద్ జిల్లా,ఎడపల్లి మండలం,జానకంపేట్ లోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం అమావాస్య ను పురస్కరించుకుని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం ప్రాంగణంలోని పవిత్రమైన అష్టముఖి కోనేరులో స్నానం ఆచరించడం ద్వారా సర్వపాపాలు తొలగిపోతా యని,శని దోషాలు నశిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నమ్మకంతోనే ఉదయం 4గంటల నుండే భక్తులు కోనేరు వద్దకు చేరుకున్నారు.జిల్లా నుండే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్య లో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చ నలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు "ఓం నమో నారాయణాయ" అనే మంత్రాన్ని జపిస్తూ కోనేరు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. సుమారు 30వేల మందికి పైగా భక్తులు కోనేరులో స్నానం చేసి స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. సాయంత్రం 5గంటల వరకు భక్తుల తాకిడి కొనసాగింది.

### భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు...

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ సిబ్బంది, పోలీసులు, గ్రామస్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.బోధన్ ఏసీపీ శ్రీని వాస్, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ,రెంజల్ ఎస్సై చంద్ర మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.ఈ ఏర్పాట్లను ఆలయ ఈఓ వేణు, మాజీ ధర్మ కర్త మండలి సభ్యులు, గ్రామయువకులు పర్యవేక్షించారు. భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో తాత్కాలిక దుకాణాలు కూడా వెలిశాయి.



# ఆర్‌బివిఆర్ఆర్ ఆశయ సాధన కోసం రెడ్డి సామాజిక వర్గం కలిసికట్టుగా పని చేస్తాం

### రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రెడ్డి సామాజిక నిరుద్యోగ యువతను ఆదుకోవాలి
### రెడ్డి సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాజా బహదూర్ వెంకట రామి రెడ్డి ఆశయ సాధన కోసం రెడ్డి సామాజిక వర్గం అంతా కలిసికట్టుగా పని చేస్తాం అని రెడ్డి సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో సంఘసంస్కర్త విద్యాదాత వైతాళికుడు రాజ బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి 156వ జయంతి సందర్భంగా జిల్లా రెడ్డి సంఘం తరఫున ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ బహదూర్ వెంకట రామి రెడ్డి ఆశయ సాధన కోసం రెడ్డి సామాజిక వర్గం అంతా కలిసికట్టుగా పని చేస్తాం అన్నారు. అదేవిధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రెడ్డి సామాజిక నిరుద్యోగ యువతను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఉన్నారు. అయితే రాజా బహదూర్ పుట్టిన మూడు రోజుల తర్వాత తల్లి మరణించడం, ఐదు సంవత్సరాల తర్వాత తండ్రి చనిపోవడం ఆయనను వనపర్తి రాజు సంస్థానం లోని వారు పరిరక్షణలో వాలేరు చూసుకున్నారన్నారు. 18 సంవత్సరాల వయసులో పోలీస్ శాఖలో చేరి కొత్వాల్ పోలీస్ కమిషనర్ పదవినీ చేపట్టారన్నారు. నిజాం పాలనలో సాధారణంగా ముస్లిం అధికారి ఉండే కొత్వాల్ పదవికి మొట్టమొదటిసారిగా ఆయన మొదటి హిందూ పోలీస్ కమిషనర్ అయ్యారన్నారు. సుమారు 14 సంవత్సరాలుగా ఈ పదవిలో కొనసాగారని, కులమతాలకు అతీతంగా అందరికీ విద్యను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాలు ఉండాలని ఆయన ఆ రోజే హైదరాబాద్ నడిబొడ్డున 1918లో విద్యాసంస్థలు హాస్టల్లో స్థాపించి ముఖ్యంగా మహిళ విద్యకు ఎంతో సహకరించారన్నారు. అంతేకాకుండా ఆయన హిందూ, ముస్లిం, అరబ్, పార్సి, సిక్కు తదితర వర్గాల మధ్య ఐక్యతను ప్రోత్సహించడంలో రాజా బహదూర్ సహకారం మరువలేనిదన్నారు. ఉర్దూ ప్రాంతంలోని వ్యాపారాలు వాణిజ్య కార్యకలాపాలలో శాంతిభద్రతను స్వయంగా పరిరక్షించేవారన్నారు. నిజాం మహారాజ్ ఆయన సేవలను గుర్తించి రాజ ఆదూర్ అనే గౌరవ పదవిని ఆయనకు అందించారని గుర్తు చేశారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు 'ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ద బ్రిటిష్ ఎంపైర్' అనే బిరుదును ప్రధానం చేశారన్నారు. రాజా బహదూర్ ఆశయాలను, ఆయన ఆలోచనలు అనుసరించి రాబోయే రోజుల్లో రెడ్డి సామాజిక వర్గంలోని పేదలకు ప్రభుత్వం నుంచి ఫలాలు అందే విధంగా వారిని ఆదుకునే విధంగా మా కార్యచరణ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన రెడ్డి కార్పొరేషన్ చట్టబద్ధత కూడిన విధంగా, దానికి పూర్తిస్థాయిలో కార్యవర్గాన్ని ఏర్పాటుచేసి బడ్జెట్ నుంచి పొందుపరచాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంతరెడ్డి విజయపాల్ రెడ్డి, పట్టణ మోటాడి రెడ్డి సంఘం అధ్యక్షుడు గాదరి సంజీవ రెడ్డి, జే రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మధుసూదన్ రెడ్డి, పి పి సాయి రెడ్డి, గోన రెడ్డి సంఘం సభ్యులు, పలువురు రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

### పిఎస్ఆర్ కె భగవాన్, బచ్చు రాజా ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు..

### - పార్టీలకు అతీతంగా పాల్గొన్న నాయకులు
### - సుమారు 3000 మందికి అన్న సమారాధన



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి:

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో కూకట్ పల్లి మెగాస్టార్ అభిమానులైనా పి ఎస్ ఆర్ కె భగవాన్, బచ్చు రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూకట్ పల్లి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ పిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజు, అర్బన్ సెక్రటరీ తోట రమేష్, కూకట్పల్లి టిఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, 114 డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ మందాడీ శ్రీనివాసరావు, 114 కాంటెస్ట్ బిఆర్ఎస్ కార్పొరేటర్ అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, శ్యామల రాజు, సాయిబాబా చౌదరి, భవాని, కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గోల్డ్ మెన్ చిన్న గౌడ్ పహిల్వాన్ తదితరులు హాజరై కేక్ కట్ చేసి చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయంకృషితో తనదైన నటనతో సినీ రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తనకంటూ ఒక ముద్ర నేర్పరచుకున్న మెగాస్టార్ పద్మభూషణ్ వరకు ఎదగడం ఎంతో గర్వకారణం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనే బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి ఎందరికో సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. ఎందరికో ఆయన ఒక ఆదర్శం అని అన్నారు. అనంతరం వైద్యం కోసం కొంత మంది వ్యాధి గ్రాస్థులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమం లో భాగంగా 3000 మందికి అన్నదానం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చు మల్లి, లక్ష్మయ్య, పటోళ్ల నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, గాలి బాలాజీ, 114 కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీన్, నరసింహారావు, ఫతేనగర్ రాజు, ఫణి కుమార్, అరవింద్ రెడ్డి, నలిని కాంత్, గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, రంగస్వామి, శివ చౌదరి, సుబ్బు, పి ఆర్ నాయుడు, కామినేని వాసు, శ్రావణ్ మరియు మహిళా నాయకురాలు సంధ్య, వనజ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎఎస్ఐ నుండి ఎస్ఐగా పదోన్నతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె.గంగాధర్ కు, ఎస్ఐగా పదోన్నతి లభించిందని, మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భముగా పదోన్నతి లభించిన గంగాధర్, మర్యాద పూర్వకంగా పోలీస్ కమిషనర్ నిజామాబాద్ సాయిచైతన్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోపాల్, ముదక్ పల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

### వసతి గృహాలు, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సందర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



మోపాల్, ముదక్ పల్లిలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముదక్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, మోపాల్ మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. మోపాల్, ముదక్ పల్లి హాస్టళ్లను తనిఖీ చేసి, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్, కిచెన్, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి, వార్డెన్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రతి రోజు ఫేస్ రికగ్నిషన్ ద్వారా వంద శాతం హాజరు నమోదు జరగాలని అన్నారు. వసతి గృహాలలో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించి, ఇంకనూ ఏమైనా సౌకర్యాలు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ మోపాల్ ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్ల గురించి ఎంపీడీఓ రాములు నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాను పరిశీలించి, పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా పరిశీలన చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి డిప్యూటీ తహసీల్దార్ సరిత ను ఆరా తీశారు. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.



# రైతుల సమస్యల పరిష్కారానికై మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర మహాసభలు..

### అఖిల భారత ఐక్య రైతు సంఘం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రైతుల సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడుతున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం,తమ మొదటి రాష్ట్ర మహాసభలను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 25, 26తేదీల్లో ఘనంగా నిర్వహించనుందని,ఈమహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర నాయకులు రైతులను కోరారు. ఈ సందర్భంగా,ఎడపల్లి మండల కేంద్రంతో పాటు, రెంజల్ మండలంలోని బోర్గం గ్రామాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను భారత ఐక్య రైతు సంఘం నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, పార్వతి రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ నసీర్, మరియు గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ....రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను తక్షణమే చెల్లించాలని, వానకాలం ఖరీఫ్‌కు అవసరమైన యూరియా, ఎరువులు, పురుగు మందులను సబ్సిడీతో అందించాలని, నకిలీ మందులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ,రైతు భరోసా పథకాలను ఒకేసారి అందరికీ వర్తించేలా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు తక్కువగా ఉన్నందున, పంట ఖర్చులకు, ప్రకటించిన కనీస మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూపంలో అన్ని పంటలకు అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం 'సీ౦2 ఫార్ములా'ను అమలు చేస్తూ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు.అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆహ్వాన సంఘం అధ్యక్షులు టి. దామోదర్ రావు, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. రంగారావు, రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ ఈ మహాసభలకు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారన్నారు.ఆగస్టు 25న భారీ ర్యాలీ,బహిరంగ సభలను నిర్వహిస్తామని, రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్ర మాలను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన తపస్ ఉపాధ్యాయ సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ తో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. అదేవిధంగా సాయంత్రం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద సిపిఎస్ జీవో ప్రతులను దహనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరళీ కృష్ణవేణి, బట్టు బద్రీనాథ్, రాష్ట్ర బాధ్యులు రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, వరప్రసాద్, వివిధ మండలాల బాధ్యులు, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపస్ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 28 కాపిలను అంబేద్కర్ చౌరస్తా వద్ద దగ్ధం చేశారు.ప్రభుత్వం పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ రాష్ట్ర భాద్యులు కర్నె శంకర్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉద్యోగుల పై అణిచివేత ధోరణి అవలంబిస్తుందని అన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం అపమని అన్నారు .ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు రమాదేవిమహాజన్ నర్సింలు, మండల బాధ్యులు కారల్ల సాయిలు లోగం శంకర్, బ్రహ్మం, లోగం రాజేష్, కిషోర్, గంగాధర్, గంగారాం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో గేదె మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మాక్లూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధి రాంచంద్రపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుత్ప గ్రామానికి చెందిన దుమ్మల అశోక్ అనబడె రైతుయొక్క గేదె, మేతమేస్తూ రాంచంద్రపల్లి,గుత్ప శివారులో గల, బీరప్ప దేవాలయం వద్ద విద్యుత్ నియంత్రణకు తగిలి విద్యుత్ ఘాతంతో మృతి చెందిందని తెలిపారు. గత సంవత్సరం నుండి మాగ్రామానికి లైన్ మెన్ లేదని, ఉంటే ఈ సంఘటన జరిగేది కాదని వాపోయారు.విద్యుత్ శాఖ వారికి ఫోన్ చేసిన ఎవరు స్పందిస్తలేరని,విద్యుత్ వల్ల సమస్యలు తలెత్తుతే ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని,ఇప్పడికైనా లైన్మెన్ ను మాగ్రామానికి కేటాయించి విద్యుత్ కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరుచున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
24-08-2025


# పిడిఎస్‌యు విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయండి

## పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




పి డి ఎస్ యు విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నీలం రామచంద్రయ్య భవన్ ఎన్ ఆర్ భవన్ కోటగల్లి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కార దిశగా పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 30 వరకు జరిగే విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న, ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పిందన్నారు. వెంటనే విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ, 28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పైగా పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, డిచ్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని, నవీపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు బాల బాలికలకు సొంత వసతిగృహాలు నిర్మించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు నసీర్, వినోద్, సృజన్, వైష్ణవి, నందిని, మహేందర్, మని తేజ, కార్తీక్, విజయ్, మానస తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర హత్య దారుణం.. చట్టం అవసరం

## దిశ లా చట్టం, సహస్ర పేరుతో చేయాలని బక్కివెంకటయ్య డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో జరిగిన దళిత బాలిక సహస్ర హత్యపై రాష్ట్ర ఎస్సీ-ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సహస్ర తల్లిదండ్రులు కృష్ణ, రేణుకలను పరామర్శించిన ఆయన, ఈ ఘటనను ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీల కేసుగా మార్చాలనిలిలి పోలీసులకు ఆదేశించారు. అలాగే, దిశ చట్టం మాదిరిగా సహస్ర పేరుతో ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు. "ఇలాంటి దారుణం మళ్లీ జరగకూడదు. కుటుంబానికి నష్టపరిహారం, పక్కా గృహం, ఉద్యోగం కల్పించేలా ప్రభుత్వాన్ని కోరుతాం" అని ఆయన తెలిపారు. "మా బిడ్డ హత్యకు గురైంది, ఇక ఎ బిడ్డ ఇలాంటి దారుణానికి గురికావద్దు సహస్ర పేరుతో చట్టం తీసుకురావాలి" అని తల్లిదండ్రులు వేడుకున్నారు. తల్లి రేణుక మాట్లాడుతూ, "నా కొడుకును కూడా ఇంట్లో వదిలి వెళ్ళాలంటే భయం వేస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జాతీయ మాలమహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ, ఉల్లుట్ల శివ, ఆనందరావు, నీరుడి కుమార్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు మోహన్ బాబురావు, కల్లూరి చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వ బంధుత్వ దినోత్సవం..

## బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## ముఖ్య అతిథిగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వివేకానంద నగర్, సుభాష్ భవన్ ప్రాంగణం నందు రక్తదాన శిబిరం %-% 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడబడతాయని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేయడం వల్ల రక్త దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు, వివేకానంద నగర్ కాలనీ నివాసులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, రామ్ దేవ్ రావు ఆసుపత్రి వైద్య బృందం, పలువురు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సారెస్పీ ప్రాజెక్టును సందర్శించిన పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య

## పటిష్ట బందోబస్తు, వాహనాల పార్కింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## సంబంధిత అధికారులకు పోలీస్ కమిషనర్ ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుపై సందర్శకుల తాకిడి ఎక్కువ అవుతున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సందర్శించి పర్యవేక్షించారు. పోచంపాడ్ గ్రామం లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ సందర్శన సందర్భంగా ప్రాజెక్ట్ వివరాలు ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ గేట్లు ఓపెన్ చేసే అవకాశం ఉన్నదున గోదావరి పరివాహక ప్రజలను అప్రమత్తం చేశారు. కావున ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలన్నారు. ఈ ప్రాజెక్టుపై పర్యటకుల సందడి ఎక్కువ అవుతున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని, వాహనాల పార్కింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి వై. వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, మెండోరా ఎస్సై జె. సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పాల్గొనే కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి ...

## కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం లో ఈ నెల 24 వ తారీకు న ఉదయం 10:00 గంటలకు మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథి గా పాల్గొననున్నారు. ఈ సమావేశానికి సన్నాహకంగా మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయం నందు వివేకానందనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల తో కలిసి సమావేశం నిర్వహించిన డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ ఆదివారం జరగబోయే కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి డివిజన్లోని బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు ఈ మీటింగ్ కి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సెయింట్ ఆండ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ శిక్షణా తరగతులు ప్రారంభం

## ముఖ్య అతిథిగా అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ పీలాన్ మాజీ లెఫ్ట్-బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరపున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కూడా కోచ్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా, విద్యార్థులు పీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు...

# అధికారులు తక్షణమే డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని చాలీస్ మఖాన్ లో గత కొన్ని నెలలుగా డ్రైనేజ్ నీళ్లు పొంగుతూ రోడ్ల మీద ప్రవాహిస్తు స్థానికుల ఇళ్లలోకి కూడా పోవడంతో స్టానికులు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి తక్షణమే సంబందిత అధికారులు సమస్యను పరిష్కరించి మరలా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎర్రబెల్లి సతీష్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రీతి, ఫజల్, ఫరీదా బేగం, లక్ష్మి, రాములు గౌడ్, జగదీష్, మాధవరెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వ పాలనలో జీవో నెం 28ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

## కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ పిఆర్టియు జిల్లా సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనలో జీవో నెంబర్ 28ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ పిఆర్టియు జిల్లా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కనకాపురం రవీందర్, నీరగొండ బుచ్చన్న మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన జీవో నెంబర్ 28తో నూతనంగా నియామకమైన ఉద్యోగులందరూ కొత్త పెన్షన్ విధానాన్ని లోకి చేర్చబడ్డారన్నారు. అయితే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జీవో నెంబర్ 28ని రద్దుచేసి తిరిగి పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కనకాపురం రవీందర్, ప్రధాన కార్యదర్శి నీరగొండ బుచ్చన్న, నాయకులు గంగాధర్, శ్రీనివాస్, సాయిలు, రవ్వీర్లు పాల్గొన్నారు.

# "13 మంది బైండోవర్"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్, కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ ముందు 13 మందిని బైండోవర్ చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం, మిలాద్ - ఉల్ - నబి, దుర్గామాత ఉత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్ అండ్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ ఆదేశాల ప్రకారం డీజే ఆపరేటర్లు, డీజే యజమానులు, ట్రబుల్ మాంగర్స్, బోధన్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ల లలో గతంలో నమోదైన కేసుల లోని నిందితులను వచ్చే 6 నెలల పాటు సత్ప్రవర్తనను కొనసాగించుటకు డీజే యజమానులకు రూ.2 లక్షలు, ట్రబుల్ మాంగర్స్ కు రూ.1 లక్ష, డీజే ఆపరేటర్లకు రూ.50,000లు స్వంత పూచీకత్తు పై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్ అండ్ కమిషనర్ ఆఫ్ పోలీస్, నిజామాబాద్ ముందు బైండ్ ఓవర్ చేయబడ్డారు. పై పూచీకత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లయితే పూచీకత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేయబడుతుందన్నారు. లేని పక్షంలో జైలు శిక్ష విధించబడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతివాదుల వివరాలను వెల్లడించారు. ఇందులో బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ - 02, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ - 05, ఎడపల్లి పోలీస్ స్టేషన్




- 03, రుద్రూర్ పోలీస్ స్టేషన్ - 03, మొత్తం 13 కేసులలో

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
13-04-2025


# కులం పేరుతో దూషించి అవమానపార్చిన వ్యక్తిపై చర్యలకు డిమాండ్

- అనంతరం గ్రామానికి చెందిన విట్టల్ వెంకటేష్, దళిత ఎర్ర శ్రీరాములను కులం పేరుతో దూషించే బెదిరించిన వైనం
- గ్రామంలోని సర్దుకుందాం ఉన్నత అధికారులకు దరఖాస్తు వద్దన్న గ్రామ పెద్దలు.
- అయినా ససేమిరా అన్న శ్రీరాములు
- ఎస్ సి కుల సంఘాల ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేత.



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో గజ మంగళవారం గ్రామస్తుల సమక్షంలో శివాలయం సాక్షిగా దళిత యువకులు ఎర్ర శ్రీరాములను బెదిరించి కులం పేరుతో దూషించిన సంఘటన ఆలస్యంగా ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం గతంలో ఇంద్రమ్మ ఇళ్లను కేటాయించింది. వీళ్ళకి టైం కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసింది. అదే గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ నాయకుడు విట్టల్ వెంకటేష్ ఉద్దేశపూర్వకంగా దళితుల పేర్లను తొలగించడం జరిగిందని దళిత నాయకుడు ఎర్ర శ్రీరాములు వెంకటేష్ తో ప్రెస్ చేసినను గతంలో జరిగింది. ఈ విషయాన్ని ఆయన మనసులో పెట్టుకొని పెద్ద మంగళారం విట్టల్ వెంకటేష్ ఫోన్ చేసి శివాలయం వద్దకు రాత్రి 8 గంటల సమయంలో పిలి చాడు. మాదిగ జాతికి చెందిన నీవు నన్ను ప్రశ్నించే స్థాయికి ఎదిగావా అంటూ కులం పేరుతో పరుష పదజాలంతో దూషిస్తూ ప్రజల సమక్షంలోనే దాడి చేసినట్లు, దళిత సంఘాల నాయకులు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో నన్నే ప్రశ్నిస్తావా అంటూ పరుష పదజాలంతో దూషిస్తూ చెప్పుతో దాడి చేశాడని కులం పేరుతో ప్రజల సమక్షంలో బూతుల పురాణం ప్రారంభించాడని ఎర్ర శ్రీరాములు తెలిపాడు. గతంలో కూడా నాతో తగువుకుదిగావు అని హెచ్చరించడం జరిగిందని శ్రీరాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన మహిళలకు ఇద్దరమ్మ మంజూరు కోసం చేసుకున్న దరఖాస్తులలో గ్రామపంచాయతీ నాయకుడైన విఠల్ వెంకటేష్ ఉద్దేశపూర్వకంగా ఇతర మహిళల పేర్లను ప్రతిపాదిస్తూ ప్రత్యేకంగా దళితుల పేర్లను ఎందుకు తొలగించావని ఎర్ర శ్రీరాములు విట్టల్ వెంకటేష్ తో అడుగుడం జరిగిందని ఆయన తెలిపారు. గత మూడు రోజులుగా నాపై జరిగిన దాడి, కులం పేరుతో దూషించి తన చెంప విట్టల్ వెంకటేష్ కొట్టినట్లు, తెలిపారు. భవిష్యత్తులో అతనితో తనకు ప్రాణం ఉందని అందుకోసం అతనిపై సత్వరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు వారు వినతి పత్రాన్ని అందజేశారు.

# గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన ఎస్సై పొదిలి వెంకన్న

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలని ఎస్సై పొదిలి వెంకన్న సూచించారు. మండలంలో స్థానిక పోలిస్ స్టేషన్లో శనివారం గణేశ్ మండపాల నిర్వాహకుల,డిజే సౌండ్ సిస్టమ్ నిర్వాహకులు,ఆయా గ్రామాల పెద్ద మనుషులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై పొదిలి వెంకన్న మాట్లాడుతూ మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ నిలిపి వేయాలని తెలిపారు.డీజేలు నిషిద్ధమని పేర్కొన్నారు.పోలీసుల సూచనలు,సలహాలను పాటిస్తూ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కోరారు.నిర్వాహకులతో మాట్లాడి వారికి ఉన్న సందేహాలను తీర్చారు.గణేష్ ఉత్సవ్ యాప్ ద్వారా అనుమతులు పొందే విధానంపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.

# బ్యాగ్ లెస్ డే సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహణ

## లిమోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మోమినాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ నిర్వహించడాన్ని అదనపు కలెక్టర్ అభినందించారు. ప్రతి నెలా 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పందేళ్ల ప్రణాళికతో హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)..

900 చెరువులకుగానూ 135 చెరువులకు మాత్రమే ఫైనల్ నోటిఫికేషన్ జారీచేసి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల హద్దులను నిర్ధారించడం జరిగిందని.. మిగతా చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ జారీచేసేందుకు శాస్త్రీయ, సాంకేతి క పద్ధతులను అనుసరిస్తున్నామనీ, సర్వే ఆఫ్ ఇండియా,ఎన్ఆర్ఎస్‌సి, విల్లేజ్ మ్యాప్‌లు, రెవెన్యూ రికార్డుల నుండి స మాచారాన్ని సేకరిస్తున్నామని త్వరలోనే మిగతా చెరువులకుకూడా ఫైనల్ నోటిఫికేషన్ జారీచేస్తామని రంగనాథ్ వివరించారు. సల్కం చెరువులోని ఫాతిమా కళాశాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా పూర్తిస్థాయిలో సేకరిస్తున్నామని, మల్లారెడ్డి, పల్లరాజేశ్వర్‌రెడ్డికి చెందిన కళాశాలలు ఉన్న నీటి వనరులకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా తీసుకుంటున్నామని, ఆ సమాచారం మేరకు చర్యలు ఉ ంటాయని రంగనాథ్ ఓ ప్రశ్నకు బదులిచ్చారు. ఒక వర్గం వారికి మెప్పుగా.. మరో వర్గం వారికి తప్పుగా హైడ్రా వ్యవహరించడం లేదనీ, హైడ్రా చర్యలపై పలు రకాల విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయనీ, అయినా.. చట్టం ప్రకారంగా నోటీసులు జారీచేస్తూ చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ప్రస్తుతం కూకట్‌పల్లి నల్లచెరువు పునరుద్దరణ చూసిన స్థానికులు హైడ్రా తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా నిలుస్తున్నారని రంగనాథ్ తెలిపారు.

## 6065 శాతం చెరువుల మాయం..

హైదరాబాద్లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసిందని కమిషనర్ రంగనాథ్ చెప్పారు. అకాల




వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు -నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశామన్నారు. సిబ్బంది చేతనే మ్యాన్ హెూల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గ్రేటర్ లో 60-65 శాతం చెరువులు మాయమయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. వాటిని అడ్డుకోవాలి. సీఎస్ఆర్ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం.

# గౌసోద్దీన్ షా దర్గాలో ఉర్సు ఉత్సవాలు...


టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి గ్రామ శివారులోని గౌసోద్దీన్ షా దర్గాలో ఉర్సు ఉత్సవాలు శనివారం ముత్తవలి ఖాదర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలువైభవంగా కొనసాగాయి..మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు హాజరు అయ్యారు.ఉర్సు లో భాగంగా స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థన అనంతరం సాయంత్రం ఒంటె పై గంధం ఊరేగింపు నిర్వహించారు.గ్రామంలోని పుర వీధుల గుండా ఈ ఊరేగింపు సాగి దర్గా వద్దకు చేరుకొంది.అనంతరం ప్రముఖ గాయకుడు సలీం అర్మాన్ ఇఫ్తేకర్ ఆధ్వర్యంలో ఖవ్వాలి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికారులు పాల్గొని గంధం ఊరేగింపునకు స్వాగతం పలికారు.



# జాన్కంపేట్ లో సత్యసాయి బాబా శత వార్షిక జయంతి ఉత్సవాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సత్యసాయి బాబా శత వార్షిక జయంతిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 306గ్రామాల్లో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవాసంస్థ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం సత్యసాయి సేవా సమితి దత్తత గ్రామమైన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో ఉత్సవాలు నిర్వహించారు. గ్రామోత్సవం కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు ఆటపాటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీ, పాటల పోటీ, ఆధ్యాత్మిక విషయాలపై క్విజ్, యువతకు పలు అంశాలపై పోటీలు, వృద్ధులకు, గ్రామీణులకు సేవ చేసే ఆశ, అంగన్‌వాడీ, పాఠశాల, గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమాలు చేపట్టారు.

# 42 శాతం టిక్కెట్లు!

(మొదటి పేజీ తరువాయి)..

లక్ష్యమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేసీఆర్ చట్టం కారణంగా బీసీలకు రిజర్వేషన్లు రాకుండా ఉన్న పరిస్థితిని అధిగమించేందుకు కాంగ్రెస్ ఆర్డినెన్స్ తెచ్చిందని, రాష్ట్రపతి ఆమోదం కోసం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు ఇద్దరు న్యాయవాదులను నియమించామని తెలిపారు.



# బోధన్ డివిజన్లో దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ రెవెన్యూ డివిజన్లో ఆగస్టు 25 దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఒక శిబిరం నిర్వహించనున్నారు.ఈ శిబిరంలో 18సంవత్సరాల లోపు వయసు గల ప్రత్యేక అవసరాలు ఉ న్న పిల్లలకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ సమగ్ర శిక్షా సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో ఈశిబిరం నిర్వహించ బడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. శారీరక, మానసిక వైకల్యం,వినికిడి లోపం, అంధత్వంతో బాధపడుతున్న పిల్లల కోసం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో వీల్ చైర్లు,చంక కర్రలు, ట్రైసైకిళ్లు, రోలేటర్లు, బ్రెయిలీ కిట్లు, బ్రెయిలీ ప్లేట్లు, ఎంఆర్. కిట్లు, కృత్రిమ అవయవాలను అందిం చనున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో, ఆర్టిఫిషియల్ లింబ్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఈ శిబిరం జరుగుతుందని, 18సంవత్సరాలలోపు వయస్సు గల దివ్యాంగులు మాత్రమే అర్హులని,ఇన్‌కమ్ సర్టిఫికెట్,సదరం సర్టిఫికెట్,తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు శిబిరానికి వచ్చే దివ్యాంగులు ఈ పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.సదరం సర్టిఫికెట్ లేనివారు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడి నుండి ధృవీకరణ పత్రాన్ని తీసుకుని, దానిపై ఎంఈఓ లేదా ప్రధానోపాధ్యాయుడి అటెస్టేషన్ చేయించు కోవాలని కోరారు.ఈ శిబిరంలో అర్హులైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ నిధులు, సహిత విద్య విభాగం నిధులతో ఎంపిక చేసిన లబ్ధిదారులకు త్వరలో పరికరాలు అందజేస్తారని.అలాగే, రాయితీపై బస్ పాస్ కూడా అందజేయడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు .ప్రత్యేక అవసరం ఉన్న పిల్లలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# యూరియాపై ఆందోళన వద్దు..

(మొదటి పేజీ తరువాయి)..

ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే ఆర్ఎఫ్‌సీఎల్ నుండి కానీ, ఎన్ఎఫ్‌సీఎల్ నుండి కానీ రాష్ట్రానికి పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఆర్ఎఫ్‌సీఎల్ ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

రాష్ట్రానికి సరఫరా పెంచేందుకు అన్ని రకాల చర్యలు : రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా ఆర్ఎఫ్‌సిఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్‌సిఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు.

ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడవద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్‌సిఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999